# గతవైభోగాలు

మిత్రమా....

గతించిన కాలం తిరిగిరానిది,

నీ గతవైభోగాలు తీయనివైతే

జీవితకాలం గుర్తుంచుకో

చేదు జ్ఞాపకాలైతే

కాలంతోపాటు గతించనీ,

గతాన్నీ తప్పుకొని  వ్యధచెందకు,

అది నీ భవిష్యత్‌ను అంధకారం చేయగలదు,

చేదు నిజాలు సైతం గతంతో గతించిపోతాయి,

మదిని తొలిచే వేదనతో దిగులుచెందకు,

అది నీ భవితకు అడ్డు గోడకాగలదు,

నీ మనసును ఎల్లప్పుడూ ఉత్సాహంతో ఉరకలు వేయనీ,

అది నీ బంగారు భవితకు సోపానం కాగలదు,

మిన్ను విరిగి మీదపడినా సత్యమునే పలికి

నీ జన్మసార్ధకం చేసుకో,

కొంత స్వార్ధాన్ని విడనాడి

ప్రజాసేవకు పాటుపడు

..............రాయవరపు సరస్వతి